నమస్తే తెలంగాణ
Telangana Today

# నిపుణ

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, సోమవారం 10 మార్చి 2025
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna


# తెలంగాణ కోసం తొలి బంద్ జరిగింది ఎప్పుడు?

**గ్రూప్స్ ప్రత్యేకం**

**తెలంగాణ ఉద్యమ చరిత్ర**

**మార్చి 7 తరువాయి**

**9. కింది వాటిలో సరైనది గుర్తించండి.**

- నిశ్చితం (ఏ) – మర్రి చెన్నారెడ్డి జూన్ 17న 'తెలంగాణ మహిళా దినం' నిర్వహించాలని పిలుపునిచ్చాడు
- కారణం (ఆర్) – 1969, జూన్ 18న ఢిల్లీలో జరుగుతున్న 'కాంగ్రెస్ జాతీయ వర్గ సమావేశం ఎజెండాలో' తెలంగాణ అంశంపై చర్చ ఉండటంతో మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేయాలని భావించారు

ఎ) (ఎ), (ఆర్) సత్యం, (ఎ) కి (ఆర్) సరైన వివరణ
బి) (ఎ), (ఆర్) సత్యం, (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు
సి) (ఎ) సత్యం, కానీ (ఆర్) అసత్యం
డి) (ఎ) అసత్యం, కానీ (ఆర్) సత్యం

**జవాబు : ఎ**

**వివరణ :** జూన్ 18న ఢిల్లీలో జరుగుతున్న 'కాంగ్రెస్ జాతీయ వర్గసమావేశం' ఎజెండాలో తెలంగాణ అంశంపై చర్చ ఉండటంతో మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేయాలని, జూన్ 16న తెలంగాణ బంద్‌తో పాటు, జూన్ 17న తెలంగాణ మహిళా రోజు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

**10. కింది వాక్యం ఎవరి గురించి ప్రస్తావించారు?**

- 1969లో తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేసిన మొదటి వ్యక్తిగా చరిత్రలో పేరు సంపాదించారు.
- 'తెలంగాణ సాధన సమితి'లో సభ్యునిగా కొనసాగారు. మండల్ కమిషన్ సిఫారసులను రాజీవ్ గాంధీ వ్యతిరేకించినందుకు కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వాన్ని వదులుకున్నారు. తుది శ్వాస వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడారు. 2012, సెప్టెంబర్ 21న నివాసంలో ఈయన కన్నుమూశారు.

ఎ) కొండా వెంకట రెడ్డి
బి) టీ అంజయ్య
సి) వందేమాతరం రామచంద్రరావు
డి) కొండా లక్ష్మణ్ బాపూజీ

**జవాబు : డి**

**వివరణ :** కొండాలక్ష్మణ్ బాపూజీ (1915–2012)

- ఈయన 1915, సెప్టెంబర్ 27న ఆదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో జన్మించారు. ఈయన నివాసాన్ని జలదృశ్యం అంటారు. ఈయన భారత స్వాతంత్ర్య సమరయోధుడు. 1931లో మహాత్మాగాంధీని కలిసారు. గాంధీజీ ప్రభావంతో 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. నిజాంకు, 1969లో తెలంగాణ కోసం మంత్రిపదవికి రాజీనామా చేసిన మొదటి వ్యక్తిగా చరిత్రలో పేరు సంపాదించారు. తెలంగాణ సాధన సమితిలో సభ్యునిగా కొనసాగారు. మండల్ కమిషన్ సిఫారసులను రాజీవ్ గాంధీ వ్యతిరేకించినందుకు బాపూజీ కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వాన్ని వదులుకున్నారు. బాపూజీ తుదిశ్వాస వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడారు. 2012, సెప్టెంబర్ 21న జలదృశ్యంలో కన్నుమూశారు.

**11. కింది వాక్యాలను పరిశీలించండి.**

1. సదాశివపేట పోలీసు కాల్పులకు నిరసనగా 1969, మార్చి 4న తెలంగాణ బంద్‌కు మల్లికార్జున్ పిలుపునిచ్చారు
2. 1969, మార్చి 4న తెలంగాణ కోసం జరిగిన తొలిబంద్ ఇదే



**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**

ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : డి**

**వివరణ :**

**తెలంగాణ తొలిబంద్ :**

- సదాశివపేట పోలీస్ కాల్పులకు నిరసనగా 1969 మార్చి 3న తెలంగాణ బంద్‌కు మల్లికార్జున్ పిలుపునిచ్చారు. తెలంగాణ కోసం జరిగిన తొలి బంద్ ఇదే. మల్లికార్జున్ సారథ్యంలో విద్యార్థులు అన్ని జిల్లాల్లో తిరిగి మరికొంత మంది విద్యార్థులను సమీకరించారు. బంద్ విజయవంతమైంది.
- తెలంగాణ శాసనసభలో కదలిక వచ్చింది. మార్చి 15లోగా తెలంగాణ రక్షణలను అమలు చేయకపోతే అసెంబ్లీలో సహాయ నిరాకరణ చేయగలమని 52 మంది తెలంగాణ శాసనసభ్యులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మార్చి 7న సుప్రీం కోర్టు ముల్కీ నిబంధనల అమలుపై ఇంతకుముందు తనిచ్చిన స్టే ఉత్తర్వులను ధ్రువీకరిస్తూ ఆ స్టేను ఎత్తివేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ రిట్‌ను తిరస్కరించింది.
- తదుపరి విచారణను 17కు వాయిదా వేస్తూ సూపర్ న్యూమరీ పోస్టులను సృష్టించడాన్ని కూడా నిలిపివేసింది.

**12. కింది వారిలో తెలంగాణ పరిరక్షణల కమిటీ సభ్యులు కానివారు ఎవరు?**

1. మహదేవ్ సంఘ్ 2. సలావుద్దీన్ ఓవైసీ
3. ఇ.వి. పద్మనాభన్
4. సంతపురి రఘువీరరావు
5. ఆర్.విఠల్ రావు
6. మదన్ మోహన్

ఎ. 1, 5, 6 బి. 2, 4, 6
సి. 3, 4, 6 డి. 5, 6

**జవాబు : డి**

**వివరణ :**

**తెలంగాణ పరిరక్షణల కమిటీ :**

- జనవరి 13న నగరంలోని పుర ప్రముఖులందరూ కలిసి 'తెలంగాణ పరిరక్షణల కమిటీ'ని స్థాపించారు
- ఈ కమిటీ చైర్మన్ – కాటం లక్ష్మీనారాయణ

**సభ్యులు :**

1. మహదేవ్ సంఘ్ (సోషలిస్ట్ పార్టీ)
2. సలావుద్దీన్ ఒవైసీ (మజ్లిస్)
3. ఇ.వి. పద్మనాభన్ (కార్పొరేటర్)
4. సంతపురి రఘువీరరావు (వకీల్)
5. జాఫర్ హుస్సేన్
6. ఎన్ మాధవరావు మొదలైన వారు

- ఈ కమిటీ విద్యార్థుల ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతును తెలిపింది
- జీవో నం.36లోని ఆదేశాలను అమలుపరిచే బాధ్యతను రెవెన్యూ బోర్డు సభ్యులైన ఐజే నాయుడు (ఐఏఎస్), ఆర్. విఠల్‌రావు (ఐఏఎస్) పర్యవేక్షిస్తారు. ఈ ఆదేశాలు సక్రమంగా అమలయ్యేలా చూసే బాధ్యత వీరిది.

**13. కింది వాక్యాలను పరిశీలించండి.**

1. విద్యార్థి నేత మల్లికార్జున్ తొలిసారి 'క్విట్ తెలంగాణ' నినాదాన్ని ఇచ్చాడు
2. విద్యార్థి నేత శ్రీధర్ రెడ్డి ప్రసంగిస్తూ 'ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు విద్యార్థులు విత్తనాలు నాటారని, ఈ విత్తనాలను మొలకెత్తింపజేసి, చిగురింపజేసి, ఫలవంతం చేయాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజల మీద ఉంది' అన్నారు.

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**

ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : డి**

**వివరణ :** 1969, ఏప్రిల్ 9లోగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని సదస్సు తీర్మానించింది. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాలని తీర్మానించారు. అంతేకాదు విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యాలను ఈ సదస్సు ఖండించింది. తెలంగాణ ప్రాంత మంత్రులు ప్రజాప్రతినిధుల మీద ప్రజలకు విశ్వాసం పోయిందని తీర్మానంలో స్పష్టం చేశారు. ఈ సదస్సులో విద్యార్థి నేత శ్రీధర్‌రెడ్డి తొలిసారి 'క్విట్ తెలంగాణ' నినాదాన్ని ఇచ్చాడు. నగర అడ్వకేట్ జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక తెలంగాణకు తను శాయశక్తుల కృషి చేస్తానని వేలాది మంది విద్యార్థులతో కింది విధంగా ప్రతిజ్ఞ చేయించారు.

- 'వీరగడ్డ తెలంగాణ పుత్రులమైన మేము బానిస బంధాలను ఛేదించడం ద్వారా తెలంగాణకు ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తిని సముచిత స్థానాన్ని సాధించడానికి సర్వస్వాన్ని త్యాగం చేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం.' ఈ సదస్సులో విద్యార్థి నేత మల్లికార్జున్ ప్రసంగిస్తూ 'ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు విద్యార్థులు విత్తనాలు నాటారని, ఈ విత్తనాలను మొలకెత్తింపజేసి, చిగురింపజేసి, ఫలవంతం చేయాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలమీద ఉంది' అన్నారు.

**14. 1969 తెలంగాణ ఉద్యమ కాలంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎవరు?**

ఎ. మర్రి చెన్నారెడ్డి
బి. జలగం వెంగళరావు
సి. కాసు బ్రహ్మానందరెడ్డి
డి. పీవీ నరసింహారావు

**జవాబు : సి**

**వివరణ :**

**కాసు బ్రహ్మానందరెడ్డి**

- **ముఖ్యమంత్రి పదవీకాలం :** ఏకీకృత ఆంధ్ర ముఖ్యమంత్రిగా 1964, ఫిబ్రవరి 29 నుంచి 1971, సెప్టెంబర్ 30 వరకు పనిచేశారు
- **ఇతర పదవులు :** 1977, జూన్ 3న భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు
- జన్మ స్థలం – గుంటూరు జిల్లా, బ్రిటిష్ ఇండియాలోని టూబాడు గ్రామం
- విశేష కృషి- హైదరాబాద్ చుట్టూ పారిశ్రామిక మౌలిక వసతుల సృష్టికి ఆయన గుర్తింపు పొందారు

**మర్రి చెన్నారెడ్డి**

- ముఖ్యమంత్రి పదవీ కాలం : 1978–1980, 1989–1990 వరకు

**జలగం వెంగళరావు**

- **ముఖ్యమంత్రి పదవీ కాలం :** 1973, డిసెంబర్ 10 – 1978, మార్చి 5
- **పుట్టిన ఊరు :** ఖమ్మం జిల్లా, బయ్యన్న గూడెం గ్రామం
- **పార్టీ :** భారత జాతీయ కాంగ్రెస్‌లో ప్రధానంగా పనిచేశారు

**పీవీ నరసింహారావు**

- **పదవి :** 1991 నుంచి 1996 వరకు భారత 9వ ప్రధానమంత్రిగా పనిచేశారు
- **ప్రముఖత :** భారత ఆర్థిక వ్యవస్థకు స్వేచ్ఛా, ప్రైవేటీకరణ, గ్లోబలైజేషన్ సంస్కరణలను అందించారు.
- అత్యంత మేధావి, చరిత్రాత్మక రాజకీయ నాయకుడిగా గుర్తింపుతెచ్చుకున్నారు.
- వృత్తి : న్యాయవాది, రాజకీయవేత్త

**15. కింది వాక్యాలను పరిశీలించండి.**

1. 1969, జూలై 5న శ్రీనడింపల్లి నర్సింహారావు అధ్యక్షతన గుంటూరులో ప్రత్యేకాంధ్ర సదస్సు నిర్వహించారు
2. ఈ సమావేశానికి తెలంగాణ ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీధరరెడ్డి, నాయకురాలు సదాలక్ష్మి తమ మద్దతును ప్రకటించారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**

ఎ) 2 సరైనది బి) 1 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ :**

- 1969, జూలై 5న నడింపల్లి నర్సింహారావు అధ్యక్షతన గుంటూరులో ప్రత్యేకాంధ్ర సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో నర్సింహారావు మాట్లాడుతూ 'ప్రత్యేకాంధ్ర, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాలు ఏర్పడితే ఇరు ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయని, దీని వల్ల దేశ సమైక్యతకు ఎలాంటి భంగం కలగదు' అని ప్రకటించాడు.
- అదే విధంగా స్వతంత్ర పార్టీ నాయకుడు ఎన్ విజయరాజ కుమార్ మాట్లాడుతూ 'పెద్దమనుషుల ఒప్పందం అమలు విఫలమయ్యిందని ముల్కీ నిబంధనలు సరిగా అమలు చేయలేదని' ప్రకటించాడు. ఈ సమావేశానికి తెలంగాణ ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, నాయకురాలు సదాలక్ష్మి కూడా తమ మద్దతును ప్రకటించారు.

**16. కింది వాటిలో తప్పుగా ఉన్నది గుర్తించండి.**

ఎ) పోటీ తెలంగాణ ప్రజా సమితిని శ్రీధర్ రెడ్డి ఏర్పాటు చేశాడు
బి) తెలంగాణ మృతవీరుల దినం మే 17న జరుపుకొన్నారు
సి) ప్రధాని ఇందిరాగాంధీ 1969, జూన్ 4న హైదరాబాద్‌కు వచ్చారు
డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : బి**

**వివరణ :** శిల్పి ఎక్కా యాదగిరిరావు.

**స్థూపం ప్రత్యేకత :** 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అమరులైన 369 మందికి స్మారకంగా దీన్ని నిర్మించారు. నల్లరాతి స్థూపం అడుగు భాగంలో 9 రంధ్రాలు ఉంటాయి. ఈ రంధ్రాలు అమరవీరుల శరీరాల్లోకి దూసుకుపోయిన బుల్లెట్ గుర్తులు. స్థూపంలో ఎర్రరాతి నల్లరాతిపై భాగంలో ఉంటుంది. ఈ ఎర్రరాయి సాహసాన్ని తెలుపుతుంది. ఎర్ర రాతి భాగంలో మకర తోరణం ఉంటుంది. ఇది అమరవీరులకు జోహార్లు సూచిస్తుంది. ఎర్రరాతి పై భాగంలో మళ్లీ నల్లరీతిలో 9 గీతలు ఉంటాయి. ఈ గీతలు 9 జిల్లాలను సూచిస్తాయి. నల్లరాతి స్తంభం పైభాగంలో ఎర్రరాతి ఉంటుంది. దీనిలో అశోక చక్రం ఉంటుంది. ఈ చక్రం ధర్మాన్ని, సాహసాన్ని, నిజాయితీని సూచిస్తుంది. ఈ స్థూపం చివరి భాగంలో 9 తెల్లరాతి పుష్పాలు ఉంటాయి. ఇవి శాంతికి, త్యాగానికి చిహ్నాలుగా ఉంటాయి. ఈ స్థూపం నిర్మాణం 1975లో పూర్తిచేశారు.

**దొమ్మటి తిరుపతి**
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



**విద్య, ఉద్యోగ సమాచారం**

### ఐఐఐటీ కోటాలో...

**కోటాలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 30
- పోస్టులు: రిజిస్ట్రార్, జేఈ, జూనియర్ అసిస్టెంట్, జూనియర్ టెక్నీషియన్ తదితరాలు
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 30
- వెబ్‌సైట్: www.iiitkota.ac.in

### అసిస్టెంట్ ప్రొఫెసర్లు...

**ఢిల్లీ యూనివర్సిటీ పరిధిలోని లక్ష్మీబాయి కాలేజీలో కింది ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 29
- పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్
- విభాగాలు: కామర్స్, కంప్యూటర్ సైన్స్, ఎకనామిక్స్, ఇంగ్లిష్, ఈవీఎస్, హిందీ, హిస్టరీ తదితరాలు
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- వెబ్‌సైట్: https://rec.uod.ac.in

### టెక్నికల్ పోస్టులు

**సీఎస్ఐఆర్- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ బయాలజీలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 21
- పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్, టెక్నీషియన్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 31
- వెబ్‌సైట్: https://iicb.res.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- గ్రూప్- డి, హైకోర్టు : ఫిజిక్స్,కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# భారత్ నుంచి చేపలను అధికంగా దిగుమతి చేసుకొనే దేశం?

**గ్రూప్స్ ప్రత్యేకం**

**జనరల్ నాలెడ్జ్**

**మార్చి 6 తరువాయి**

**125. ఆంధ్ర శాసనోల్లంఘన ఉద్యమానికి సర్వాధికారిగా గాంధీ నియమించిన వ్యక్తి?**

1) టీ ప్రకాశం
2) ఎ. కాళేశ్వరరావు
3) యూ లక్ష్మీనారాయణ
4) కే వెంకటప్పయ్య

**126. శాతవాహనులను ఆర్యులని పేర్కొన్న చరిత్రకారుడు?**

1) బీఎస్ఎల్ హనుమంతరావు
2) ఆర్ఎస్ శర్మ
3) పరబ్రహ్మ శాస్త్రీ
4) గోపాలచారి

**127. శాతవాహనుల రాజకీయ చరిత్ర గురించి సరైన వాక్యాన్ని గుర్తించండి.**

1) వాయు పురాణం ప్రకారం 17 మంది రాజులు పాలించారు
2) మత్స్య పురాణం ప్రకారం 30 మంది రాజులు పాలించారు
3) వీరు దాదాపు 450 సంవత్సరాలు పాలించారు
4) పైవన్నీ

**128. ఇబ్రహీం కులీ కుతుబ్ షా కట్టడం కానిది?**

1) ఇబ్రహీం పట్నం చెరువు
2) హుస్సేన్‌సాగర్
3) ఇబ్రహీం బాగ్ పట్నం
4) హైదరాబాద్

**129. కుతుబ్‌షాహీల కాలం నాటి వజ్ర పరిశ్రమ గురించి సరైన వాక్యాన్ని గుర్తించండి.**

1) వీరి వజ్రాలు, వజ్ర గనుల గురించి సమాచారం ఇచ్చిన చిత్రకారుడు ట్రావెర్నియర్
2) వీరి కాలంలో 30 వేలమంది కార్మికులు పనిచేశారని మెథోల్డ్ రాశాడు
3) అనంతపురం జిల్లాలోని వజ్రకరూర్ వజ్రాలకు ప్రసిద్ధి
4) పైవన్నీ

**130. మీర్ మహబూబ్ అలీఖాన్ కట్టించిన నిర్మాణం కానిది?**

1) చంచల్ గూడ నిర్మాణం
2) ఫలక్‌నుమా ప్యాలెస్
3) గండిపేట చెరువు
4) పబ్లిక్ డిపార్ట్‌మెంట్ శాఖ



**131. కింది పథకాలను సరిగా జతపరచండి.**

1. గంగా కళ్యాణ్ యోజన — ఎ. 1982
2. సుకన్య సంవృద్ధి యోజన — బి. 1977–78
3. పనికి ఆహార పథకం — సి. 2015
4. డ్వాక్రా — డి. 1997

1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి
4) 1–డి, 2–సి, 3–ఎ, 4–బి

**132. 11వ పంచవర్ష ప్రణాళిక ఏ రంగానికి ప్రాధాన్యం ఇచ్చింది?**

1) పేదరిక నిర్మూలన
2) సంతులిత సత్వర అభివృద్ధి
3) వ్యవసాయం
4) భారీ పరిశ్రమలు

**133. బ్రిటన్ ఉడ్స్ కవలలు అని వేటిని పిలుస్తారు?**

1) ఐఎంఎఫ్ 2) ఐబీఆర్‌డీ
3) 1, 2 4) జీఐటీటీ, డబ్ల్యూటీవో

**134. 2011 జనాభా లెక్కలకు సంబంధించి సరికానిది గుర్తించండి.**

1) అత్యధిక పట్టణ జనాభా గల రాష్ట్రం మిజోరం
2) అత్యధిక ఆయుఃప్రమాణం ఉన్న రాష్ట్రం కేరళ
3) ఎస్సీ జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రం ఉత్తర ప్రదేశ్
4) అత్యధిక శ్రామిక శక్తి ఉన్న రాష్ట్రం అరుణాచల్‌ప్రదేశ్

**135. ద్రవ్యోల్బణ సమయంలో నష్టపోయే వారు?**

1) రుణదాతలు 2) రుణగ్రహీతలు
3) స్వదేశీయులు 4) విదేశీయులు

**136. కింది బ్యాంకులను జతపరచండి.**

1. ఎస్ఎఫ్‌సీ — ఎ. 1951
2. యూటీఐ — బి. 1964
3. ఎస్‌టీడీబీఐ — సి. 1990
4. నాబార్డ్ — డి. 1982

1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి
4) 1–డి, 2–సి, 3–ఎ, 4–బి

**137. హరితహారం పథకంలో భాగంగా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు ఎంత విరాళం ఇవ్వాలి?**

1) రూ.1200 2) రూ.6000
3) రూ.1000 4) రూ. 25

**138. 2021, ఏప్రిల్ నాటికి ఎన్ని కేసీఆర్ కిట్స్‌ను పంపిణీ చేశారు?**

1) 2.1 లక్షలు 2) 2.11 లక్షలు
3) 2.33 లక్షలు 4) 1.51 లక్షలు

**139. రైతు వేదికల పథకాన్ని కేసీఆర్ ఎప్పుడు ప్రారంభించారు?**

1) 2020, అక్టోబర్ 31
2) 2021, అక్టోబర్ 31
3) 2022, అక్టోబర్ 21
4) 2022, డిసెంబర్ 31

**140. కళ్యాణ లక్ష్మి పథకం గురించి సరైన వాక్యం?**

1) దీన్ని 2014, అక్టోబర్ 2న ప్రారంభించారు
2) దీని లక్ష్యం బాల్య వివాహాలను నిరోధించడం
3) పేదలకు ఆర్థిక అండదండలను అందించడం
4) పైవన్నీ

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 125.4 | 126.1 | 127.4 | 128.4 |
| 129.4 | 130.3 | 131. 2 | 132.2 |
| 133.3 | 134.3 | 135.1 | 136.1 |
| 137.2 | 138.4 | 139.1 | 140.4 |

**భారతదేశం – వ్యవసాయం**
**(ఫిబ్రవరి 15 తరువాయి)**

**33. కింది వాటిని జతపరచండి.**

ఎ. పసుపు ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రం — 1. ఆంధ్ర ప్రదేశ్
బి. ఆలుగడ్డ ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రం — 2. కర్ణాటక
సి. చేపల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రం — 3. తెలంగాణ
డి. కాఫీ ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రం — 4. ఉత్తరప్రదేశ్

1) ఎ–2, బి–4, సి–1, డి–3
2) ఎ–3, బి–4, సి–1, డి–2
3) ఎ–4, బి–3, సి–2, డి–1
4) ఎ–1, బి–2, సి–3, డి–4

**35. కింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి.**

ఎ. అగ్రికల్చర్ అనే ఆంగ్ల పదం అగ్రి, కల్చర్ అనే లాటిన్ పదాల నుంచి పుట్టినది
బి. భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం
సి. దేశంలో మొదటి ఆర్గానిక్ ఫార్మింగ్ రాష్ట్రం సిక్కిం
డి. పైవన్నీ సరైనవే

**36. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**

ఎ. దేశంలో మత్స్య సంపద అధికం చేసేందుకు ఉద్దేశించిన పథకం
బి. దీనికి పితామహుడు హనిలాల్ చౌదరి. చేపల పెంపకాన్ని ఫిషీకల్చర్ అంటారు
సి. భారతదేశం నుంచి చేపలను ఎక్కువగా దిగుమతి చేసుకొనే దేశం చైనా
డి. ప్రపంచ మత్స్య దినోత్సవం నవంబర్ 20

1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, డి 4) పైవన్నీ

**37. కింది వాటిలో సరికానిది గుర్తించండి.**

ఎ. దేశంలో పాల ఉత్పత్తులను పెంచేందుకు చేపట్టిన కార్యక్రమాన్ని శ్వేతవిప్లవం అంటారు
బి. ప్రపంచంలో పాల ఉత్పత్తిలో దేశం 2వ స్థానంలో ఉంది
సి. దేశంలో పాల ఉత్పత్తులను ప్రోత్సహించడానికి 1970లో 'ఆపరేషన్ ఫ్లడ్' అనే పథకాన్ని ప్రారంభించారు
డి. దేశంలో పాల ఉత్పత్తిలో మొదటిస్థానంలో ఉన్న రాష్ట్రం ఉత్తరప్రదేశ్

**38. కింది వాటిని జతపరచండి.**

ఎ. ముర్రా — 1. పంజాబ్
బి. బదావరి — 2. మహారాష్ట్ర
సి. జఫర్‌బంది — 3. హర్యానా
డి. నేల రావి — 4. గుజరాత్
ఇ. నాగపురి (ఎల్లిక్ పూరి) — 5. ఉత్తరప్రదేశ్

1) ఎ–4, బి–3, సి–5, డి–1, ఇ–2
2) ఎ–3, బి–5, సి–2, డి–4, ఇ–1
3) ఎ–3, బి–5, సి–4, డి–1, ఇ–2
4) ఎ–4, బి–1, సి–5, డి–3, ఇ–2

**39. టీ, కాఫీ పంటలు ఏ ప్రాంతంలో పెరుగుతాయి?**

1) వాయవ్య భారతదేశం
2) దక్షిణ భారతదేశం
3) ఈశాన్య భారతదేశం
4) మధ్య భారతదేశం

**40. కింది వాటిలో సరైన అంశాన్ని గుర్తించండి.**

1) తెలంగాణలో మాంసం ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్న జిల్లా మహబూబ్‌నగర్
2) తెలంగాణలో గుడ్లు ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్న జిల్లాలు రంగారెడ్డి, సిద్దిపేట
3) తెలంగాణలో పాలు ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్న జిల్లా యాదాద్రి
4) పైవన్నీ సరైనవి

**41. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**

ప్రతిపాదన (ఎ) : డెన్మార్క్, హాలెండ్ వంటి దేశాల్లో ఆవులు రోజుకు 30–40 లీ. పాలు ఇస్తాయి
ప్రతిపాదన (బి) : భారత్‌లో లీటర్ పాలు ఇస్తాయి. కాబట్టి ఆవులను టీ కప్- కౌ అంటారు. దేశంలో ఆవులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం మధ్యప్రదేశ్

1) (ఎ), (బి) సరైనవి
2) (ఎ), (బి) సరికావు
3) (ఎ) సరైనది, (బి) సరికానిది
4) (ఎ) సరికానిది, (బి) సరైనది

**42. కింది వాటిని జతపరచండి.**

ఎ. మర్వారి — 1. జమ్మూకశ్మీర్
బి. డెక్కని — 2. హర్యానా
సి. ముర్రా — 3. రాజస్థాన్
డి. భదర్వా — 4. మహారాష్ట్ర

1) ఎ–2, బి–4, సి–1, డి–3
2) ఎ–4, బి–3, సి–2, డి–1
3) ఎ–4, బి–2, సి–1, డి–3
4) ఎ–2, బి–1, సి–4, డి–3

**43. సరికాని అంశాన్ని గుర్తించండి.**

1) కాఫీ పరిశోధన కేంద్రం – చిక్ మగళూరు
2) నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ – కర్నాల్
3) జాతీయ తేయాకు పరిశోధన కేంద్రం – జోర్హాట్
4) నేషనల్ కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డ్ – కొచ్చి

**44. కింది ప్రతిపాదనల్లో వాస్తవమైన అంశాలను గుర్తించండి.**

ఎ. దేశంలో పూల తోటల పెంపకాన్ని ఫ్లోరికల్చర్ అని అంటారు. దేశంలో పూల తోటల ఉత్పత్తిలో మొదటి రాష్ట్రం తమిళనాడు
బి. పండ్లతోటల పెంపకాన్ని హార్టికల్చర్ అని అంటారు. పండ్ల తోటల అధ్యయనాన్ని పోమాలజీ అంటారు.

1) ఎ, బి 2) బి
3) ఎ 4) ఏదీకాదు

**45. కింది వాటిలో సరికాని అంశాలు గుర్తించండి.**

ఎ. ప్రపంచంలో భారత్ అరటి ఉత్పత్తిలో మొదటిస్థానంలో ఉంది.
బి. దేశంలో అరటి ఉత్పత్తిలో మొదటిస్థానంలో ఉన్న రాష్ట్రం – ఆంధ్రప్రదేశ్
సి. జాతీయ అరటి పరిశోధన కేంద్రం – తిరుచినాపల్లి

1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి, సి 4) ఎ, బి

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 33.3 | 34.2 | 35.4 | 36.1 | 37.2 |
| 38.3 | 39.2 | 40.4 | 41.1 | 42.2 |
| 43.2 | 44.1 | 45.3 | | |

**ఆంజినేయులు,**
**ఫ్యాకల్టీ, ఏకేఆర్ స్టడీ సర్కిల్,**
**వికారాబాద్**

### మీకు తెలుసా?

- కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025ను ఆర్థికమంత్రి ప్రవేశపెట్టారు.
- ప్రస్తుతం ఉన్న ఇన్‌కమ్‌ట్యాక్స్ చట్టాన్ని సరళీకరించాలని కొత్త ఆదాయపు పన్ను బిల్లు–2025 (New Income Tax Bill 2025)ను ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టిన తర్వాత బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించారు.
- ప్రస్తుతం అమల్లో ఉన్న ఐటీ చట్టం1961లో 298 సెక్షన్లు, 14 షెడ్యూల్స్ ఉండగా ప్రతిపాదిత కొత్త బిల్లు తగు మార్పులతో సరికొత్తగా రూపొందించిన 526 సెక్షన్లు, 23 అధ్యాయాలు, 16 షెడ్యూల్స్ కలిగి ఉంటుంది. మొత్తం పేజీల సంఖ్య 622. ప్రస్తుత చట్టంతో పోల్చితే పేజీల సంఖ్య సగం కంటే తక్కువ ఉంటుంది. ఐటీ చట్టం 1961ని రూపొందించినప్పుడు దానిలో 880 పేజీలున్నాయి.
- దశాబ్దాల నుంచి ఉన్న ఐటీ చట్టం–1961 స్థానంలో ఈ కొత్త చట్టం వస్తుంది.